RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




కుంభమేళాకు పోటెత్తిన భక్తులు




హైకోర్టు తీర్పులనే గౌరవించరా

విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :148 ఫిబ్రవరి 11 మంగళవారం 2025 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in



# ఇసుక మాఫియాపై ఉక్కుపాదం

ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో సోమవారం గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు.

- ఇందిరమ్మ ఇళ్లకుఉచితంగా సరఫరా
- జిల్లాల్లో ఎస్పీలు, కలెక్టర్లకు రవాణా పర్యవేక్షణ బాధ్యతలు
- హైదరాబాద్‌లో హైడ్రా కమిషనర్‌కు..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సమీక్ష

**హైదరాబాద్:,మనసాక్షి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి.

ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి.

ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.




# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతలు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు

రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

# పరీక్షలే సర్వస్వం కాదు.. మనం రోబోలం కూడా కాదు

- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,మనసాక్షి::** తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర,

మిగతా 2లో



# మతతత్వ ఎజెండాతో బిజెపి పోటీ

- ఎమ్మెల్సీ నామినేషన్లలో పొన్నం విమర్శలు
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు

తెలంగాణ ఇస్తామని చెప్పాము ఇచ్చామని, బీజేపీ తో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. డిపాజిట్ రాదనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం రేవంత్ నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు.






# కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

- ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది

**ప్రయాగరాజ్:,మనసాక్షి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్ మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ:,మనసాక్షి:** భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో



మిగతా 2లో




జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు

సిఎం రేవంత్‌కు మందకృష్ణ లేఖ




ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

భారీగా నామినేషన్ల దాఖలు

నేడు నామినేషన్ల పరిశీలన




బండ్లగూడ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

ఫిర్యాదులతో స్పందించి హైడ్రా చర్యలు




పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి

అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం




# మతతత్వ ఎజెండాతో బిజెపి పోటీ

కరీంనగర్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌ని అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మతోన్మాదులు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలని అభ్యర్థిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నాని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరంర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, నాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకమన్నారు. అనంతరం పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డి ని అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇస్తామని చెప్పాము ఇచ్చామని, బీజేపీ తో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. డిపాజిట్ రాదనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం రేవంత్ నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, కేంద్రమంత్రిగా ఉండి బండి సంజయ్ రూపాయి కూడ తీసుకు రాలేదన్నారు. బ్జడెట్ లో తెలంగాణ రూపాయి పెట్టించలేని బీజేపీ నలుగురు ఎంపీ లు సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ మాట నిలుపుకుంది కాబట్టి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలన్నారు. ఏడాది కాలం లో రేవంత్ రెడ్డి ,శ్రీధర్ బాబు రెండు లక్షల 30

కోట్లు పెట్టుబడులు తీసుకు వచ్చారని, ఏ ప్రభుత్వం కూడ చేయని కుల సర్వే చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. బీసీ కుల గణన చారిత్రాత్మకం . కాంగ్రెస్ చేసిన కుల గణన వల్లే 56శాతం బీసీలున్నట్లు తేలిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

హైదరాబాద్:రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బండ్లగూడ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

రంగారెడి:రంగారెడ్డిలోని బండ్లగూడలో మునిసిపల్ అధికారులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై కొరడా ఝులిపించారు. ఫుట్ పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. పాదచారులు నడిచే ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేశారు వ్యాపారస్తులు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ అదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫుట్ పాత్ కబ్జా చేసి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై అడ్డంగా వాహనాలు నిలపడంతో తరుచూ భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యేది. ఫుట్ పాత్ కబ్జా చేయడంతో పాదచారుల పైకి వాహనాలు దూసుకొని వెళ్లిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదం లో పలువురు మృతి చెందిన ఘటనలూ ఉన్నాయి. దీని పై సీరియస్ అయిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమంగా వెలసిన నిర్మాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు.

## హైకోర్టు తీర్పులనే గౌరవించరా

**హైదరాబాద్:** డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకం విషయంలో విద్యాశాఖపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు ఉత్తర్వులున్నా అమలు చేయకపోవడమేంటని ప్రశ్నించింది. కోర్టు ధిక్కరణగా భావించాల్సి వస్తుందని ప్రభుత్వ న్యాయవాదిని హెచ్చరించింది. ఈ కేసు విచారణకు హాజరై వివరణ ఇచ్చిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్.. నియామక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. 1,382 మందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామని వివరించారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

## జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయన్నారు. లోపాల వల్ల కొన్ని కులాల హక్కులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నివేదికపై చర్చించి సూచనలు ఇచ్చేందుకు సీఎంను కలవాలనుకుంటున్నట్లు లేఖలో తెలిపారు. సాధ్యమైనంత త్వరలో సీఎం విలువైన సమాయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

**కాశీలో పెరిగిన వాహనాల రద్దీ**

**పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు**

వారణాసి: మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు పోటెత్తుతున్నారు. రోజులు గడుస్తున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజుకు సగటున 1.44 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ముగించుకున్న భక్తులు.. కాశీ, అయోధ్యలకు వెళు న్నట్లు తెలిపారు. భక్తుల తాకిడి విపరీతంగా పెరుగుతుండడంతో కాశీలోని పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. మరోవైపు, రైళ్లలో సీట్లు దొరకకపోవడంతో ప్రయాణికులు లోకో పైలట్ ఉండే ప్రాంతాల్లో కూర్చునే ప్రయత్నం చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో రైల్వేస్టేషన్ వెలుపల భక్తుల రద్దీ కారణంగా.. ఉత్తర రైల్వే ప్రాంతంలోని లఖ్‌నవూ డివిజన్ ఫిబ్రవరి 9 మధ్యాహ్నం నుంచి 14 అర్ధరాత్రి వరకు ప్రయాణికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మహాకుంభ్‌లోని ఎనిమిది రైల్వే స్టేషన్లు ప్రత్యేక రైల్వే సేవలను అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ కార్యక్రమం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. దాదాపు 200-300 కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే. గంటల కొద్దీ యాత్రికులు వాహనాల్లోనే ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనిమిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్-కాన్పూర్, ప్రయాగ్‌రాజ్-లఖ్‌నవూ-ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్-వారణాసి-మిర్జాపూర్, ప్రయాగ్‌రాజ్-రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది.

# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన




నారాయణపేట: తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప

ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను

రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ, 'రేషం లేని వ్యక్తి కాబట్టి, ఆయన తుడిచేసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని 'దుర్యోధనుడు'గా అభివర్ణిస్తూ, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో ఎనుముల అన్నదమ్ములు, అల్లుడు, అదానీ కోసం మాత్రమే పని చేస్తున్నారని ఆరోపించారు. లగచర్ల పచ్చని పంట భూములపై పలువురు చేసిన వ్యాఖ్యలపై 40 మంది రైతులను జైలుకు పంపడం వంటి అంశాలను ప్రస్తావించారు. కొడంగల్ రేవంత్ అయ్య, తాత జాగీరు కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ




పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని

తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరపు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

# పరీక్షలే సర్వస్వం కాదు..మనం రోబోలం కూడా కాదు



సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను

చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# సేవాలాల్ జయంతి మహోత్సవ కరపత్రాలు విడుదల

**కంగ్టి, ఫిబ్రవరి 10, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని రాజారామ్ తాండలో సోమవారం సద్గురు సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286జయంతి మహోత్సవ కరపత్రాన్ని సేవాలాల్ సంఘ్ వ్యవస్థపకరాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ విడుదల చేసారు. జయంతి శుభ సందర్భంగా నారాయణఖేడ్ లో ముందుగా తహసిల్ గ్రౌండ్లో 14వ తారీకు శుక్రవారం 10:00 ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు కావున గిరిజన తండా ప్రజలు భారీ ఎత్తున ర్యాలీకి తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క గిరిజన సహోదరులు తమ మహారాజ్ సూచించినా అడుగు జాడల్లో నడవాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగస్తు లకు సెలవు మంజూరు. చేసిందని ప్రతి గిరిజన ఉద్యోగసహోదరులు జయంతి వేడుకలో పాల్గొని తమ సమాజ్ ను మేల్కొనేలా చేయాలనీ,అదేవిదంగా మందిరం వద్ద తాండ వాసులు 15 తేదీ రోజున భోగ్ బండార్ నిర్వహించి ప్రసాదాన్ని పంచాపెట్టాలన్నారు.నియోజకవర్గంలో 210 తండాలు ఉండగా కంగ్టి పరిది లోని, సర్దార్ తాండ, జిర్గి తాండ, ఎడ్ల రెగడి, చింతామణి చందర్ నాయక్, తాండలో కరపత్రాలను విడుదల చేస్తూ గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రతి తండాలలో నాయక్ , కారోబారి తాండ పూజారిలకు , శ్రీ సేవ యూత్, బంజారా సహోదరి, సహోదరులు పాల్గొనాలని అన్నారు,సంఘం బాధ్యులు కర్ర రమేష్ చవాన్ , కేతవత్ రవీందర్ నాయక్, పరశురాం రాథోడ్, కర్ర లక్ష్మణ్ నాయక్, కుర్ర రవీందర్ నాయక్ కర్ర అర్జున్, రాథోడ్ జయపాల్ రాథోడ్ మోహన్, బంజారా మండలమాజీ అధ్యక్షులు జాదవ్ జీవన్, తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్సురామ్ మణిరం, ధుమ నాయక్,దేవదాస్, జాదవ్ రవీందర్, జాదవ్ చందర్, మోతిలాల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత

## మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**కంగ్టి, ఫిబ్రవరి 10, మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,సతీమణి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 21,500 చెక్కు,చౌకన్ పల్లి గ్రామానికి చెందిన పెంటయ్య రూ. 25.500, గాజులపాడ్ తాండకు చెందిన జాదవ్ సతీష్ రూ. 18.500 చెక్కులను లబ్దిదారులకు మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మాజీ సర్పంచ్లు సాయిలు, గంగారం, నారాయణరెడ్డి, నాయకులు సాయి రెడ్డి, మాణిక్ రెడ్డి, బాల్ రెడ్డి, సాయ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా సారా అమ్మితే కఠిన చర్యలు



**పెన్ పహాడ్,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

అక్రమంగా సారా తయారు చేసిన సారా అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని పెన్ పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండా, జాల్మాల్ కుంట్ట్ తండా, ఎల్లప్ప కుంట తండా లాలో తనిఖీ నిర్వహించినారు. జల్మాల్ కుట్ట్ తండాలో ఒక వ్యవసాయ క్షేత్రంలో అక్రమంగా నిలువ ఉంచిన బెల్లం పానకాన్ని పారబోసినారు. అక్రమంగా నిలువ ఉంచిన తెల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ తండాలలో అక్రమంగా సార తయారు చేసిన, మరియు ఎటువంటి చెడు అలవాటులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ వారి బృందం పాల్గొన్నారు.

# దళిత యువకుని దాడి కేసులో విచారణ: ఎస్సై రవి కుమార్



**రామసముద్రం, ఫిబ్రవరి 10,మన సాక్షి:**

మండలంలోని ఆర్. నడింపల్లి హరిజనవాడకు చెందిన ఎస్.పవన్ అనే దళిత యువకునిపై ఫిబ్రవరి 02 తేదీన బలసముద్రం గ్రామానికి చెందిన నవీన్ అతని బావమరుదులు (కర్ణాటక వాసులు ) గడ్డివాము విషయంలో తీవ్రంగా దాడిచేయడం జరిగింది. ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్లో నవీన్, అతని బావమరుదులపై పవన్ ఎస్సీ, ఎస్టీ కేసు పిర్యాదు చేయడం జరిగింది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎస్సై రవి కుమార్ ఈ దాడి కేసులో దాడి జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో విచారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హిమాచలపతి, కానిస్టేబుల్ కిరణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు సుధాకర్, ఎంఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు భాస్కర్,బాయప్ప, భాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనం

**రామసముద్రం,ఫిబ్రవరి 10,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వేడుకలలో భాగంగా 7వ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పార్ధసారధి బటర్, కులశేఖర్ బటర్,ఉదయం శ్రీ వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అంగరంగ వైభవంగా స్వామివారికి అభిషేకాలు,అర్చనలు, నిర్వహించి జగన్మోహిని అలాంకరణలో భక్తులకు ఉంజల సేవ నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారిని చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారిని దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద రాత్రి ఆర్మానిస్ట్ గోపాల్,రామకృష్ణ బృందంచే అన్నమాచార్య సంకీర్తన సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.

# ఎంపీటీసీ ఎన్నికల డ్రాఫ్ట్ ఓటరు లిస్టు



**కంగ్టి, ఫిబ్రవరి 10, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని 12 ఎంపీటీసీ స్థానాలు ఎన్నికలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను మండల పరిషత్ ఆఫీసులో విడుదల చేసినట్లు ఎంపీడీవో సత్తయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎవైనా అభ్యంతరాలు ఉంటే రేపటిలోగా ఫిర్యాదు చేయాలని సూచించారు. దీనికి సంబంధించిన ఓటర్ లిస్టు ప్రతి గ్రామపంచాయతీ సెక్రటరీ దగ్గర కూడా ఉంచడం జరిగిందన్నారు. ఓటరు లిస్టులో ఏమైనా అభ్యంతరాలు సత్వరమే గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలుపాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కలిసిన కార్మిక సంఘం నాయకులు



**సూర్యాపేట,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గా ఇటీవల జరిగిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలో ఎన్నికైన జాన్ వెస్లీని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాకినేని పున్నయ్య భవన్ లో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు పాల్గొన్నారు.

# కేసీపల్లెలో నులి పురుగుల దినోత్సవం



**రామసముద్రం,పిబ్రవరి 10,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలంలోని కేసీపల్లె గ్రామం జడ్పీ హైస్కూల్ నందు జాతీయ నులుపురుగు దినోత్సవం సోమవారం డాక్టర్ లీలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాలు వయస్సు కలిగిన ప్రతిఒక్కరూ నులుపురుగు మందును వేసుకోవాలని డాక్టర్ తెలియజేసారు. మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ఆల్బెండాజోల్ టాబ్లెట్ లను అందజేశారు. మాత్రల వినియోగం వలన కలిగే ప్రయోజనాలు గురించి డాక్టర్ క్లుప్తంగా వివరించారు. మెడికల్ ఆఫీసర్ లీలా జనార్ధన్ రెడ్డి, దామోదరం, నీరజ, జయరాం, సుగుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసి గాయపరిచిన వ్యక్తి పై కేసు నమోదు

**రామసముద్రం,ఫిబ్రవరి 10,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా వ్యక్తి పై దాడిచేసి గాయపరిచిన సంఘటనలో నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.రవికుమార్ తెలిపారు. ఎస్సై వివరాలమేరకు మండలం లోని మినికి పంచాయతీ పనమరెడ్డి పల్లెకు చెందిన భూపతిరెడ్డి పై మినికి గ్రామానికి చెందిన పవన్ పారతో దాడిచేసాడు. ఈ దాడిలో భూపతిరెడ్డి కాలుకు తీవ్ర గాయం కాగా మెరుగైన వైద్యం కోసం తిరుపతి కి తరలించారు. బాధితుని అన్న రామనాదరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సాయి మందిరంలో నూతన గోశాల పూజలు ప్రారంభం

**సూర్యాపేట,ఫిబ్రవరి 10,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి నగర్ లో గల శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోశాల పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పిసిసి డెలిగేట్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, ద్వార పూజ, కు, గోశాల ప్రవేశం, గణపతి పూజ పుణ్యాహవాచనం,పంచగవ్యప్రాసన దీక్ష ధారణ, అఖండ స్థాపన, వాస్తు మండపారాధన, అగ్ని మదనం, రుద్ర హోమం, వాస్తుబలి పర్యగ్నికరణ, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోశాలలో ఏర్పాటుచేసిన గోవులకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద నిర్వహించారు. వేజెండ్ల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ గూడూరి గోపికృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు కర్నాటి రవికుమార్ ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, మందిర అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, తల్లాడ వెంకటేశ్వర్లు, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ రాంప్రసన్న, పటేల్ నరసింహారెడ్డి, రవీంద్రనాథ్, సైదులు, సూర్యనారాయణమూర్తి, నరసింహారావు, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, శ్రీరామ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు..

# మండల ఏపీవోగా బాధ్యతలు స్వీకరించిన మాధవి

**రామసముద్రం,పిబ్రవరి 10,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండల ఉపాధి హామీ ఏపీవోగా మాధవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చిన్నమద్యం నుండి బదిలీపై మండలంకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీవో గౌరీశంకర్ బదిలీ పై పలమనేరు నియోజకవర్గం వి. కోట బదిలీ పై వెళ్లారు. ఏపీవో మాధవి మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటానని ఏపీవో మాధవి చెప్పారు.

# తమను ఇబ్బందులు గురి చేస్తున్న సీఐ పై చర్యలు తీసుకోవాలి



**నల్లగొండ,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

తమను ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పెడుతున్న నకిరేకల్ సిఐ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన మచ్చపోతుల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని రామగిరిలో గల ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటికల్ గ్రామానికి చెందిన నోముల రామలింగయ్య,నోముల సైదులు పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తుంటే వారి మీద చర్యలు తీసుకోమని తాను తన భార్య సరిత కోరగా పట్టించుకోకుండా సిఐ రాజశేఖర్ వారి వద్ద నుండి లంచాలు తీసుకొని తమ మీదనే ఉల్టా కేసులు పెట్టి జైలుకు పంపాడని అన్నారు. అధికారులకు అనేకమార్లు జిల్లా స్థాయి, నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. హైదరాబాద్ మల్టీ జోన్ 2 పోలీస్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసిన పట్టించుకోకుండా మీ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేయాలని అన్నారని అన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సిఐపై చర్యలు తీసుకోకపోతే ఈనెల 20వ తేదీన హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎస్ఆర్ఎస్పి కాల్వకు నీళ్లు విడుదల చేయాలని ధర్నా

**సూర్యాపేట,ఫిబ్రవరి 10,మన సాక్షి:**



మోతే, చివ్వెంల, నడిగూడెం మునగాల మండలాల్లో ఎండిపోతున్న రైతుల వరి పంటలకు ఎస్ఆర్ఎస్పి కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ గ్రామీణ పేదల సంఘ ఆధ్వర్యంలో సోమవారం నీటిపారుదల శాఖ ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ యాసంగి పంటలకి విడతలవారీగా నీళ్లు విడుదల చేస్తామని చెప్పి స్వయంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రకటించారని, మోతే, చివ్వెంల, నడిగూడెం, మునగాల మండలాల్లోని రైతులు తమకున్న బోర్లు, బావులు, చెరువులను ఉపయోగించుకొని వరి నాట్లను వేసుకున్నారని, నేడు భూగర్భ జలాలు ఇంకిపోవడంతో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఎకరానికి ముప్పై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. భూగర్భ జలాలు ఎండిపోయి బోర్లలో బావులలో చెరువులలో నీళ్లు లేక ఎస్సారెస్పీ కాలంలో నీళ్లు రాక వచ్చిన నీళ్లు కాలువల పైన ఉన్న రైతులకు సరిపోకపోడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. పెట్టిన పెట్టుబడి నష్టపోయి, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడుతున్నదని, కాబట్టి ప్రభుత్వం తక్షణమే విడతలవారీగా కాకుండా పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి ఎండిపోతున్న రైతుల వరి పంట పొలాలను కాపాడాలని గ్రామీణ పేదల సంఘం తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నామవరం చెరువును రిజర్వాయర్ చేసి పాలేరు నుంచి నీళ్ళని లిఫ్ట్ చేసి ఇక్కడి ప్రాంత చెరువులను నింపి రైతులకు నీళ్లు అందివ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ అంగీకరిస్తూ గతంలో కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి పాలేరు నుండి నామవరం చెరువు వరకు పాదయాత్ర కూడా చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఉన్నప్పటికిని దీని ఊసే లేదని అన్నారు. కాబట్టి తక్షణమే ఈ ప్రాంత రైతుల పంటలు ఎండిపోకుండా ఎస్సారెస్పీ కాలడం ద్వారా పూర్తిగా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో గ్రామీణ పేదల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ఉపాధ్యక్షులు ముప్పాని లింగారెడ్డి, సహాయ కార్యదర్శి ఉప్పల మల్లయ్య, సభ్యులు పాలకూరి యల్లయ్య, నల్లగొండ వెంకన్న, బైరి వెంకన్న, మల్లయ్య, బాలు, నారాయణ రెడ్డి, సునీల్, రమేష్ బాబు, యల్లయ్య, వీరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన బోరు నుండి.. ఎగిసిపడుతున్న గంగమ్మ

**సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 10, మన సాక్షి:**



పంట సాగు కోసం ఐదు సంవత్సరాల క్రితం వేసిన బోరు కొద్ది పాటి సాగు నీరు కొంత కాలం పాటు అందించినప్పటికి కొద్ది రోజుల వ్యవధిలోనే పూర్తిగా ఎండి పోయింది. ప్రస్తుతం అదే బోరు బావి నుండి గత మూడు రోజులుగా నీరు ఉబికి బోరు నుండి ఆగకుండా బయటకు వస్తుంది. ఈ ఘటన సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలెంల గ్రామ శివారులో ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్ కు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. నీటి సౌకర్యం లేకపోవడంతో ఐదు సంవ త్సరాల క్రితం గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ పులగం స్వాతి రాఘవరెడ్డికి చెందిన శ్రీ సమ్మక్క బోర్వెల్ బండితో సుమారు 350 ఫీట్ల లోతు బోర్ వేయించడం జరిగింది. అయినప్పటికీ కొద్దిపాటి నీరు లభ్యత కావడంతో ఉన్న నీటితో పంట సాగు చేసేందుకు మోటర్ బిగించి సేద్యం మొదలు పెట్టాడు. కొద్దిపాటి నీరు కొంతకాలం పోసినప్పటికి తర్వాత పూర్తిగా ఎండిపోయింది. పూర్తిగా ఎండిపోయిన బోరు బావి నుండి గత మూడు రోజులుగా నీరు పైకి ఉబికి వస్తూ పుష్కలంగా పంట పొలానికి నీరు అందిస్తుండడంతో గ్రామస్తులు, రైతులు ఆశ్చర్యపోతున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



**సూర్యాపేట, ఫిబ్రవరి 10,మన సాక్షి:**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల శ్రీమేధ జూనియర్ కళాశాల పదోవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధించవచ్చునని అన్నారు. జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరేంతవరకు విశ్రమించవద్దని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో కళాశాల కరస్పాండెంట్ బిట్టు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, డైరెక్టర్లు రెబ్బ కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, బిట్టు హరీష్, లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీవీ రిపోర్టర్ హరీష్ కు పితృ వియోగం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, మన సాక్షి:**

ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థ ఆర్టీవీలో పనిచేస్తున్న మిర్యాలగూడ రిపోర్టర్ హరీష్ తండ్రి ఏఎస్ఐ (రిటైర్డు) సిగిలంబట్ల సత్యనారాయణ గత కొద్ది రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ మిర్యాలగూడ పట్టణంలోని హరీష్ నివాసానికి చేరుకున్నారు. సిగిలంబట్ల కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. సత్యనారాయణ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలతో ఘనంగా నివాళి అర్పించారు.సిద్దార్థ వెంట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు యర్రమళ్ళ దినేష్, సీనియర్ రిపోర్టర్లు నాజీమ్, రామకృష్ణ, బాలాజీ రావు, మనోజ్, భాస్కర్, ఇండ్ల గణేష్, వెంకట్, హరీష్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# వృద్ధుల అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయం: డిఎస్పి రవి



**సూర్యాపేట,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

వృద్ధుల అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ రోడ్డులో అమ్మనాన్న గ్రామ సేవా సమితి ఆనాథ ఆశ్రమం ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులను పట్టించుకోలేని రోజుల్లో ఇలాంటి అనాథ ఆశ్రమం ఏర్పాటు చేసి చేరదీయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు పెద్దపోలు నిర్మల పుల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధ్యాపకుల డైరీ ఆవిష్కరణ



**నల్లగొండ, ఫిబ్రవరి 10, మన సాక్షి:**

తెలంగాణ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల డైరీని సోమవారం నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ళ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. సంగి రమేష్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అధ్యాపకులంతా అంతర్గత కలహాలు మాని విద్యాభివృద్ధికి తోడ్పాడాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు ఎదురుకుంటున్న అనేక సమస్యలను సామరస్యంగా ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు.
ప్రభుత్వ కళాశాలలకు విద్య కోసం వచ్చేది ఎక్కువగా బడుగు,బలహీన వర్గాల పిల్లలేనని అన్నారు. మొదటి తరం విద్యార్థులను విద్యావంతులను చేస్తేనే రాష్ట్రం, దేశం బాగుపడుతాయని అన్నారు. అధ్యాపకుల సంఘాలు రెండూ సామరస్యంతో అంశాలవారీగా కలిసి పని చేయాలని కోరారు. మనలో మనం తగవులాడితే విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు.కార్యక్రమంలో జిసి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు డా. శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి డా. బ్రిజేష్, టిజిసిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు డా. భాస్కర్, రాష్ట్ర నాయకులు డా. శంకర్, డా. వాసం శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యాపక సంఘ నాయకులు డా. ఎం. అనిల్ అబ్రహం, డా. బొజ్జ అనిల్ కుమార్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# చలో ఇందిరాపార్కుకు వెళ్లిన ప్రజా సంఘాల నాయకులు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, మన సాక్షి:**

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన చలో ఇందిరా పార్కుకు మిర్యాలగూడ నుంచి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చలో ఇందిరాపార్కు వాహనాలను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ మాట్లాడుతూ కేంద్రం కావాలని బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసిందని ఆరోపించారు. రైతులకు, నిరుద్యోగులకు, కార్మికులకు, మహిళలకు, వ్యవసాయ కార్మికుల కు, పేదలకు బడ్జెట్ లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ధ్వజమెత్తారు. పంటలకు మద్దతు ధర చట్టం విషయంలో కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులను వ్యవసాయానికి దూరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. కొత్త చట్టాలు తెచ్చి వ్యవసాయ పంటలను కార్పొరేట్లకు అప్పగించేందుకు చూస్తుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, మతం పేరిట రాజకీయం చేస్తుందన్నారు. సెంటిమెంట్ తో ప్రజల దృష్టి మళ్లించి పబ్బం గడుపుకుంటుందన్నారు. పేదల సంక్షేమాన్ని కేంద్రం విస్మరించిందని ఆరోపించారు. కార్పొరేట్లకు రాయితీలు, పేదాలపై బారులు, పన్నులు మోపుతున్నారని విమర్శించారు. తక్షణమే కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు అన్ని రంగాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నూకలు జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, చౌగాని సీతారాములు,పోలేబొయిన వరలక్ష్మి,తిరుపతి రామ్మూర్తి, పల్లా బిక్షం, కోడి రెక్క మల్లయ్య, అరుణ, దేశిరం నాయక్,వాడపల్లి రమేష్, కరిమున్నిసా, శ్రీనివాస్, రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, చౌగాని వెంకన్న, నాగేశ్వర్ రావు, శ్రీను నాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ తుంబురేశ్వర స్వామికి పాచి బండ్ల ఊరేగింపు



**టేక్మాల్ ఫిబ్రవరి 10 మన సాక్షి**

టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ తుంబురేశ్వర స్వామి జాతర మహోత్సవము కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు స్వామివారికి పుష్పార్చన, రుద్రాభిషేకం నిర్వహించారు ప్రత్యేక ఆకర్షణతో ఆలయం భక్తులను కనువిందు సాయంత్రం పాచిబండ్లు ఊరేగించారు. అనంతరం భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాత్రి భజన కార్యక్రమం చేపట్టారు.

# క్రీడాకారులకు బహుమతులు ప్రధానం



**శాలిగౌరారం,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

నల్గొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ పరివర్తన -యువతేజం కార్యక్రమంలో భాగంగా శాలిగౌరారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కబడ్డీకి క్రీడోత్సవాలు నిర్వహించారు. సోమవారం బహుమతి ప్రధానోత్సవం వల్లాల ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా సిఐ కొండల్,శాలిగౌరారం ఎస్సై సైదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా ఆడాలని అప్పుడు శారీరకంగా, మానసికంగా చురుకుగా ఊటరన్నారు.కబడ్డీ క్రీడలో ప్రథమ బహుమతి పొందిన వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు 5000 రూపాయలు మరియు మేమెంటో , ద్వితీయ బహుమతి పొందిన నేతాజీ యూత్ క్లబ్ కి 2500 మెమొంటో మరియు తృతీయ బహుమతి పొందిన వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు 1500 రూపాయలు మెమొంటో లను అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ పిడిలు అంజయ్య,జ్యోతి ఆదర్శ పాఠశాల పిడి మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు సూర్యాపేటలో సినీ స్వరాభిషేకం



**సూర్యాపేట,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

ఈ నెల 11 సాయంత్రం 5 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాల్ భవన్ లో సినీ గాయకులు ఘంటసాల ,ఎన్ టి ఆర్, ఏఎన్ ఆర్,బాల సుబ్రహ్మణ్యం వర్ధంతి, జయంతుల సందర్భంగా వారిని స్మృతిస్తూ సినీ స్వరాభిషేకం సుస్వరాల నీరాజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రముఖ గాయకులు బుర్రి వికాస్,జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం బాల భవన్ లో ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో కళల అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్, బండారు వీరు నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల ఆటోని ఢీకొన్న లారీ.. పలువురికి గాయాలు

**మేళ్లచెరువు,ఫిబ్రవరి 10,మన సాక్షి:**



కూలీలతో వెళ్తున్న ఆటోని లారీ ఢీకొన్న ఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో సోమవారం జరిగింది.ప్రత్యక్ష సాక్షులు,బంధువుల కథనం మేరకు..గరిడేపల్లి మండలం కాల్వపల్లి తండాకు చెందిన కూలీలు చింతలపాలెం గ్రామానికి ఆటోలో ప్రయాణిస్తూ మేళ్లచెరువు మెయిన్ రోడ్ వద్ద లారీ ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడింది.దీంతో వెంటనే సూర్యాపేట జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టి రామచందర్ రావు స్పందించి క్షతగాత్రులను మేళ్లచెరువు గవర్నమెంట్ హాస్పిటల్ లో జాయిన్ చేయించారు.దగ్గరుండి డాక్టర్ తో మాట్లాడి ట్రీట్మెంట్ ఇప్పించారు. తిరుగుప్రయాణ ఖర్చుల కోసం వారికి డబ్బులను అందజేసి భరోసానిచ్చారు.మెరుగైన వైద్యం కోసం హుజూర్‌నగర్ హాస్పిటల్ తో మాట్లాడి తరలించేందుకు రామచందర్ రావు కృషి చేశారు.

# విద్యలో వెనకబడ్డ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ సితా పట్నాయక్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 మనసాక్షి :-**




విద్యలో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. సోమవారంకలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యాజమాన్యంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కేజీబీవీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్ తో పదవ తరగతి విద్యార్థుల ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 40% కంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల పై ప్రధానోపాధ్యాయులు అమలు పరుస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాల సాధన కొరకు వివిధ సూచనలు చేశారు. వెనకబడ్డ విద్యార్థులతో ప్రాక్టీసు పెంచుటకు, ఆ విద్యార్థులను అడాప్షన్ తీసుకున్న ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. వివిధ విషయాల్లో గతంలో వచ్చిన ప్రశ్న పత్రాల ను అనాలసిస్ చేసి సి,డి గ్రేడ్ విద్యార్థులతో ప్రాక్టీసు చేయించాలని సూచించారు. గ్రాండ్ ఫైనల్ కల్లా అందరూ విద్యార్థులు 100% హాజరు అయ్యేలా జాగ్రత్త వహించాలని, గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతం పెంచుటకు ప్రధానోపాధ్యాయులు అందరూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, డి. ఈ. ఓ. గోవిందరాజు డిసిసిబి సెక్రటరీ రాజేంద్ర కుమార్, విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస్, ఏం డి ఏం ఇన్చార్జి యాదయ్య శెట్టి, జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (ఫిబ్రవరి 10)మన సాక్షి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని బొల్లారం రోడ్డులో సత్యలక్ష్మి నగర్ కాలనీ వద్ద మంజీర మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడంతో వెంటనే చేపట్టిన పైప్ లైన్ పునరుద్ధరణ పనులను, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కు పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం వేసిన పాత పైపులు అవడం వలన ,వాటి జీవిత కాలం తగ్గడం వలన, కరెంట్ అన్ ,ఆఫ్ చేసే క్రమంలో గల సమయంలో గ్యాస్ వాయువు ఏర్పడి పగిలిపోవడం జరుగుతుందని, ఇటువంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటామని, ఇట్టి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని, పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు. మంచినీటి సరఫరా లో ఇబ్బంది ఎదురైనది అని, జలమండలి, జోహేసీఎంసీ ,ట్రాఫిక్ విభాగం అధికారులు సమన్వయం చేసుకొని పైప్ లైన్ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టి, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల వ్యాపారి అదృశ్యం..బండి కవర్లో సూసైడ్ నోట్ లభ్యం

**దేవరకొండ,ఫిబ్రవరి 10,మన సాక్షి:**



దేవరకొండ పట్టణం శివాజీ నగర్ చెందిన పండ్ల వ్యాపారి మహమ్మద్ ఇబ్రహీం సోమవారం ఉదయం 8 గంటల 30 నిమిషాల ప్రాంతంలో బస్టాండ్ వద్దకు వచ్చి బస్టాండ్ లో తన యొక్క ద్విచక్ర వాహనం ను పార్కు చేసి తన భార్యకు ఫోన్ చేసి పిల్లలు జాగ్రత్త అని చెప్పి తన బండి కవర్లో సూసైడ్ నోట్ రాసి ఎటో వెళ్లిపోయాడని పట్టణ సీఐ నర్సింహులు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గత కొద్దికాలంగా హరిలాల్ అనే వ్యక్తితో ఆర్థిక సమస్యల దృశ్య ఇబ్రహీం బాధపడుతున్నట్లు సూసైడ్ నోట్లో ఉన్నదని ఆయన తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇబ్రహీం ఆచూకీ తెలిసిన వెంటనే 8712670154 నెంబర్ కు తెలియజేయగలరని పట్టణ సీఐ నర్సింహులు కోరారు.

## ప్రజావాణి పెండింగ్ ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 మనసాక్షి :-**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను శాలువాతో సత్కరించిన బీఆర్ఎస్ నాయకులు



**నర్సింహులపేట,ఫిబ్రవరి10(మనసాక్షి):**

నర్సింహులపేట మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కిన్నెర యాకయ్య ను బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బండి రమేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛ%శీ% అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నర్సింహులపేట మండల కేంద్రంలో కార్యదర్శిగా పనిచేసి వివిధ దశలలో పనిచేస్తూ పదోన్నతిపై ఎంపీడీవోగా ఇదే మండలానికి రావడం ఆనందదాయకం అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు జగదీశ్వర్,పార్టీ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ నాగన్న,మదార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేల్పుగొండలో కుస్తి పోటీలు

**టేక్మాల్ ఫిబ్రవరి 11 మన సాక్షి:-**

శ్రీ తుంభురేశ్వర స్వామి నాలుగు రోజుల ఉత్సవము లో భాగంగా అన వయితీగా ప్రతి ఏటా నిర్వహించే కుస్తీ పోటీలను పురస్కరించుకొని నేడు 11వ తేదీ మంగళవారం రోజున శ్రీ తుంబుదీశ్వర స్వామి అనుగ్రహంతో గ్రామ పెద్దలు యువకులు పలు యువజన సంఘాల నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం 11:30 నిమిషాలకు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని ఐదు తులాల వెండి కడియం వరకు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ యువకులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు తెలిపారు. కావున వివిధ మండలాల నుంచి వచ్చే మల్ల యోధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కుస్తీ పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్యల తీసుకోవాలి

### ఘటన పై అడిషనల్ ఎస్పీ మౌనిక సీరియస్



**దేవరకొండ,ఫిబ్రవరి 10,మన సాక్షి :**

దేవరకొండ పట్టణ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముస్లింల పై..ముస్లింల వస్త్రాల పై అనుచిత వ్యాఖ్యలు చేసి మనోభావాలు గాయపర్చిన వ్యక్తి పై చర్యల తీసుకోవాలని దేవరకొండ అడిషనల్ ఎస్పీ కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ముస్లిం మత పెద్దలు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముస్లింల వస్త్రాలపై.. ముస్లింలు సంఘ వ్యతిరేకులు అంటూ, ముస్లింలు దేశద్రోహులు అంటూ.. ముస్లింలు భారత దేశానికే ముప్పు అంటూ ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో (వడ్త్యా భీక్య) అనే వ్యక్తి పలు వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేశాడు. దీనివల్ల యావత్ ముస్లింల మనోభావాలు గాయపడ్డాయి అని అన్నారు. మత ఘర్షణలు అయ్యో విధంగా వ్యాఖ్యలు చేసి.. రెచ్చగొడుతూ మానసిక ఆనందం పొందుతున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అన్నారు. ముస్లింల మనోభావాలు దెబ్బతీసి.. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం హిందు ముస్లిం ల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న ఇటువంటి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని దేవరకొండ ముస్లింల పక్షాన దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక, స్టేషన్ ఎస్ హెచ్ ఓ నర్సింహులు లకు వినతిపత్రం అందజేయడం జరిగింది అన్నారు. భవిష్యత్తు లో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఇతని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## చివరి రోజు 18 మంది అభ్యర్థులు.. 27 సెట్ల నామినేషన్లు





**నల్లగొండ, జనవరి 10, మన సాక్షి:**

వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన సోమవారం (18 )మంది అభ్యర్థులు (27) సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరఫున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరఫున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరఫున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి శ్రీ పాల్, ఎస్. సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్ ,బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు.సోమవారం మొత్తం (18) మంది అభ్యర్థులు( 27) నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## కొండాపూర్ ఏరియా ఆసుపత్రి ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా



**శేరిలింగంపల్లి (ఫిబ్రవరి 10)మన సాక్షి**

కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆసుపత్రి ముందు పేషంట్ కేర్ , శానిటేషన్, సెక్యూరిటీ ఉద్యోగులు సోమవారం ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో గత 4 రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని ,ఏజెన్సీ నిర్వాహకులు జీతాలు సమయానికి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని, కుటుంబాన్ని పోషించుకోవడా నికి అప్పులు చేశామని,రెక్కాడితే డొక్కాడని మాకు ప్రభుత్వం వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ అనురాగిణి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, యం.రాజు, సిద్ధి రాములు, సుబ్రమణ్యం, చేన్నమ్మా, అమృత, మానేమ్మ, మహ్మద్ అభేద్, మంజు, ఎం. రమ, నవ్య, సుజాత, మల్లీశ్వరి, బి. లక్ష్మి, ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపు ఎలా నడుపుతారో.. చూస్తాం..!

### స్వంత పార్టీ నేతల నుండి బెదిరింపుల

### జిల్లా ఎస్పీకి టీడీపీ నాయకుడు అశోక్ ఫిర్యాదు

### రాయచోటి పోలీసుల ప్రొటక్షన్ తో అంగళ్లు చేరిక

**మదనపల్లి, ఫిబ్రవరి 10, మన సాక్షి :**



కల్లు గీత కార్మికుల మద్యం షాపుకై స్వంత పార్టీ నాయకులే తనకు బెదిరింపు కాల్స్ చేసి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని మండలంలోని అంగళ్లుకు చెందిన టీడీపీ నాయకుడు తోట అశోక్, గీత కార్మికుల మద్యం షాపు దక్కించుకున్న రఘు జిల్లా ఎస్పీకి సోమవారం ఫిర్యాదు చేశారు. తంబళ్లపల్లె మద్యం షాపు గీత కార్మికుల కింద అంగళ్లుకు చెందిన రఘు దక్కించుకున్నారు. సోమవారం రాయచోటిలో జిల్లా కలెక్టర్ నుండి లైసెన్స్ పత్రాలు తీసుకున్నారు. ఇది తెలుసుకున్న నియోజక వర్గంలోని అధికార పార్టీకి చెందిన శంకర, విశ్వనాథరెడ్డి, మస్తాన్ రెడ్డి తమను ఫోన్లో బెదిరిస్తూ మద్యం షాపు ఎలా నడుపుతారో చూస్తామని బెదిరించినట్లు వారు తెలిపారు. రాయచోటి మార్గంలో కారులో వెంబడించినట్టుగా కూడా తెలిపారు. తంబళ్లపల్లె నియోజక వర్గ ముఖ్య నాయకుడి ప్రమేయంతో వీరు ఈ ఫోన్ బెదిరింపు కాల్స్ చేశారని బాధితులు చెబతున్నారు. వీరి నుండి ప్రాణ హాని ఉందని వీరిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం వారు రాయచోటి అర్బన్ పోలీసుల ప్రొటక్షన్ తో కారులో సాయంత్రం అంగళ్లు చేరుకున్నారు. మద్యం షాపుకై స్వంత పార్టీ నాయకులే బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తుండడం అధికార కూటమి శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**తిరుమలగిరి (సాగర్),జనవరి 10, మన సాక్షి :**



మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో ఉన్న మురికి కాలువలను ఇప్పటికే శుభ్రం చేయిస్తున్నారు. వీధులలో ఉన్న చెత్త చెదారాలను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ వర్కర్స్ తో శుభ్రం చేయిస్తూ చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. మండల కేంద్రంలోని వీధులలో స్తంభాల వద్ద వెలగని వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని వేయిస్తున్నారు. గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంపచెట్లు ఉండడంతో వాటి తొలగింపుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే త్వరితగతిన సమస్యలు తీర్చుతున్న పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులు అభినందిస్తున్నారు...

# ఎత్తిపోతల పథకం భూసర్వే ను అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు

## భూ సర్వే శాంతి భద్రతల మధ్య పూర్తి చేయాలి: మల్టీజోన్-2 ఐజిపి. సత్యనారాయణ

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 మనసాక్షి :-**



నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మొదటి దశ భూ సర్వే ని పూర్తిచేయాలని మల్టీజోన్-2 ఐజిపి. సత్యనారాయణ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చిన మల్టీజోన్ -2 ఐజీపీ. సత్యనారాయణకు, జోగులాంబ జూన్ 7 డిఐజి. ఎల్. ఎస్. చౌహన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పి యోగేష్ గౌతమ్ లు స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద పూల బొక్కె ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సర్వే గురించి చర్చించారు. ఈ సందర్భంగా మల్టీ జోన్ -2 ఐజీపి సత్యనారాయణ మాట్లాడుతూ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం లార్ యాక్ట్. 2013 ప్రకారం భూ సర్వేను చట్ట ప్రకారం చేయడం జరుగుతుం దన్నారు. అలాగే ల్యాండ్ సర్వే చేసే సమయంలో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రేరేపించినట్లు రుజువైతే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి సూచించారు. సర్వే చేసే సమయంలో అసలు భూమి లేని వాళ్ళే ఆటంకం కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. సర్వేమొదటి దశ భూ సర్వే జరిగే సమయంలో ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉంటే నోటిఫికేషన్ 60 రోజుల లోపు నారాయణ పేట ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కు తమ తమ అభ్యంతరాలు తెలపాలని ఆయన కోరారు. కానీ నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలో కొనసాగుతున్న భూ సర్వే ను ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఐజి. సత్యనారాయణ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహన్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు.

# ఓట్ల తొలిగింపు పై విచారణ



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మన సాక్షి:**

నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో ఇరువర్గాల వారు ఓట్ల తొలిగింపు పై సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గ్రామంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పోటీ పడి...స్థానికంగా ఉన్న వారి ఓట్ల ను తొలిగించాలని పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. మొత్తం 167 మంది స్థానికంగా ఉండటం లేదని ఇరువర్గాల వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ జె. మాణిక్యరావు సోమవారం విచారణ కు ఆదేశించారు. దీంతో ఇరువర్గాల వారు పెద్ద ఎత్తున రావటంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇరువర్గాల వారు ఆరోపణలు... ప్రత్యారోపణల నేపథ్యంలో వివాదంకు దారి తీసింది. దీంతో అరుపులు, కేకల నడుమ ఉద్రికంగా మారటంతో అధికారుల సమాచారం మేరకు పోలీసులు చేరుకున్నారు. ఇరువర్గాల కు సర్దిచెప్పారు. ఈ విచారణ ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మానిక్జావ్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10, మన సాక్షి:**

మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్లో పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర వాల్ పోస్టర్ ను చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనను బీసీ, యాదవ సంఘాల నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మరియు బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్,గౌరవ సలహాదారు గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్,బిజెపి నాయకులు బంటు సైదులు, పబ్బతి కోటయ్య, తెలంగాణ యాదవ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు అంజి యాదవ్, యాదవ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా పడిపూజ



**కొల్చారం, ఫిబ్రవరి 10, మన సాక్షి**

భక్తి ద్వారా ఆనందకరమైన జీవితం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని గురు స్వామి శ్రీశైలం అన్నారు. కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ యొక్క మహా పడిపూజ కార్యక్రమానికి పాపన్నపేట, కౌడిపల్లి, అల్లాదుర్గం, చిలప్ చెడ్, టేక్మాల్ మండలాల నుండి పెద్ద ఎత్తున శివ స్వాములు హాజరయ్యారు. ఉదయం నుంచి మెట్ల పడిపూజ నిర్వహిస్తూ, మహా శివుని స్మరిస్తూ పాటలు పాడుకుంటూ నృత్యాలు చేశారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి అన్నసంతార్పణ కార్యక్రమాన్ని గ్రామ యువకులు కృష్ణ కిట్టు, సతీష్ కుమార్, మహేందర్, కిషోర్ లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివ స్వాములు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు, పూజా కార్యక్రమాలను ముందుండి నడిపించినటువంటి గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయానికి పుంగనూరు ఆవును అందజేసిన భక్తుడు

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 10: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డుకు చెందిన శివ భక్తుడు భానూరి కృష్ణ స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆయన ఆలయానికి పుంగనూరు ఆవును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం భక్తులకు భానురి కృష్ణ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చౌక్ లో ఆర్ఎంపి పిఎంపీల నిరసన ధర్నా



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 10 మనసాక్షి**

ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లొ ధర్నా చేయడానికి వెళుతున్న ఆర్ఎంపి, పిఎంపీలు. గత కొద్ది రోజులుగా ఆర్ఎంపి పిఎంపీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లొ నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొని నిరసన తెలుపడానికి మండల ఆర్ఎంపీల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఇల్లందుల వెంకటి, ముఖ్య సలహాదారులు బండి రత్నాకర్, కార్యదర్శి నాంపల్లి కనకరాజు, కమిటీ సభ్యులు కోలా పర్శ రాములు, బొప్ప శ్రీధర్, చిలువేరు స్వామి, భోగ రాజేంద్రప్రసాద్, సభ్యులు బాబు, యాదగిరి, చందు, మల్లేశం, రాజు, పరమేష్ తదితరులు తరలి వెళ్లారు.

# పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తాం

## సి ఐ ప్రవీణ్ కుమార్

**ధర్మారం, ఫిబ్రవరి, 10:మన సాక్షి,**



పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ సంఘటితంగా ముందుకు వచ్చిన వ్యాపార, వాణిజ్య వర్గాలకు కుల సంఘాలకు అభినందనలు. పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్. ధర్మారం పట్టణమంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సంఘటితంగా ముందుకు వచ్చిన వ్యాపార, వాణిజ్య వర్గాలు, కుల సంఘాలను పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, అభినందించారు. సోమవారం నాడు ధర్మారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో వ్యాపార, వాణిజ్య వర్గాలు, కుల సంఘాలతో నిర్వహించిన సమావేశానికి సి ఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఎంతో అవసరమని, త్వరితగతిన నిందితులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఒక్కో సిసి కెమెరా 100 మందితో సమానమని, దినదినాభివృద్ధి చెందుతున్న ధర్మారం పట్టణ శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ప్రతి గల్లీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంచి నిర్ణయం తీసుకున్న ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మణ్, కానిస్టేబుల్ రజనీకాంత్ ను సిఐ అభినందించారు. ఇందుకుగాను ముందుకు వచ్చి సీసీ కెమెరా ల ఏర్పాటు కు తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వారం పది రోజుల్లో ధర్మారం పట్టణంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని సిఐ చెప్పారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి నేరాల నియంత్రణలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ ఐ శీలం లక్ష్మణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల,ఫిబ్రవరి10,(మన సాక్షి)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మల్లన్నలయంలో దేవతల విగ్రహ ప్రాణప్రతిష్ట మహొత్సవం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 10 మనసాక్షి**

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్లికార్జున నగర్ లోని మల్లన్న దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రాణప్రతిష్ట దేవతలు కలభైరవ, దక్షిణా మూర్తి, విష్ణుమూర్తి, బ్రహ్మ, శ్రీచక్రం, సింహవాహనం ప్రతిష్ట కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దంపతులు మేకల సునీత రామ యాదవులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ మేరకు వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, రావుల అంజయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్ర మర్రి ఆశ్రమంలో 12న జ్యోతి ప్రజ్వళన

**మదనపల్లి, ఫిబ్రవరి 10, మన సాక్షి :**



గుర్రంకొండ దగ్గర గాలివీడు మార్గంలోని శ్రీవారాహి హనుమ ఆధాత్మిక మహేంద్ర మర్రి ఆశ్రమ కేంద్రంలో బుధవారం జ్యోతి ప్రజ్వళన కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు శివమాల పీఠాధిపతులు, మహేంద్ర మర్రి స్థాపకులు శ్రీ చింతిర్ల మల్లిఖార్జున స్వామి తెలిపారు. సోమవారం ఆయన ఆశ్రమంలో మాట్లాడుతూ మహేంద్ర మర్రి వద్ద ఉదయం నుండి సప్త యజ్ఞములు, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం వరకు సత్సంగం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజంతా అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు.అనంతపురం జిల్లా వారిచే నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. పౌర్ణమిని పురస్కరించుకుని ప్రజల సంకల్పాలు నెరవేరుటకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా ఇరుముడి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మన సాక్షి:**



మండలం లోని కొత్తకొత్తూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి అమ్మవారి ఇరుముడి కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగాపురంతండా, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాలకు చెందిన 25 మంది మాలధారణ భక్తులు 41 రోజుల పాటు దీక్ష చేశారు. గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి స్వామి భక్తులకు ఇరుముడి కట్టారు. భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. దేవాలయంలో అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొత్తకొత్తూరు మాజీ సర్పంచ్. వల్లాల రాధాకృష్ణ, కాంగ్రెస్ మండల నాయకురాలు చెరువు స్వర్ణ. గ్రామస్తులు రావెళ్ల కోటేశ్వరరావు, నరసింహారావు, ఉపేందర్రెడ్డి, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ఫోటో, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడుకు ఘన సన్మానం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మన సాక్షి :**



ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్ ను సంఘం మండల బాధ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం ప్రమాణాస్వీకారం కార్యక్రమంలో పాల్గొని ఘన సన్మానం చేశారు. మండలం లోని ఫోటో గ్రాఫర్స్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, మండల కోశాధికారి వల్లాల ఉపేందర్, కమిటి సభ్యులు చిర్రా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతర సందర్భంగా జాతీయ రహదారి పై వాహనాల మళ్లింపుకు రూట్ మ్యాప్

**వాహనాల మళ్లింపు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాటు.**

**భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటించాలి.**

**జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్**




**సూర్యాపేట,ఫిబ్రవరి 10,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16వ తేదీ నుండి జరగనున్న సందర్భంగా జాతీయరహదారి (ఎన్ హెచ్ ) 65 పై సూర్యాపేట జిల్లా పోలీస్ వాహనాల మళ్లింపు కు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగినదని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు, జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలకు సంభందించి రూట్ మ్యాపు లను సిద్ధం చేయడం జరిగినది అన్నారు. జాతర సందర్భంగా రోజు మూడు విడతల్లో 24 గంటలు పోలీసు బందోబస్తు నిర్వర్తిస్తాం అన్నారు. ప్రజలు , భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు. ఈ నెల 16 ఆదివారం తెల్లవారు జాము నుండి జాతీయ రహదారి 65 పై వాహనాల మళ్ళింపు అక్షలు ఉంటాయని వాహనాల మల్లింపులను వాహనదారులు గమనించాలని కోరారు.

పెద్దగట్టు జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వాహనాల మళ్లింపు:

మళ్ళింపు (1) నార్కట్ పల్లి వద్ద : హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ వైపు గా మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ మీదుగా విజయవాడ కు పంపడం జరుగుతుంది.

మళ్ళింపు (2) కోదాడ వద్ద : విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళే వాహనాలను, కోదాడ వద్ద మళ్లించి హుజూర్నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్ పల్లి మీదుగా హైద్రాబాద్ మళ్ళించడం జరిగినది.మళ్ళింపు (3) :- హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్ళే వాహనాలను టేకుమట్ల వద్ద జాతీయరహదారి 365 బి బి మీదుగా వెళ్లాలి.

సూర్యాపేట–కోదాడ వెళ్ళే వాహనాల మళ్ళింపు: కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేట పట్టణానికి వచ్చే ఆర్ టి సి బస్సులు, ఇతర చిన్న ప్రజా రవాణా వాహనాలు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ నుండి బీబిగుడెం వద్ద నుండి సూర్యాపేట పట్టణానికి పంపడం జరుగుతుంది.సూర్యాపేట పట్టణం నుండి కోదాడ వెళ్ళే ఆర్ టి సి బస్సులు, ప్రజా రవాణా వాహనాలు కుడ కుడ గ్రామం మీదుగా ఐలాపురం వద్ద ఖమ్మం జాతీయరహదారి మీదుగా రాఘవపురం స్టేజి నుండి నామవరం గ్రామం మీదుగా జాతీయరహదారి 65 పై గుంజలూరు స్టేజి వరకు మళ్లించి కోదాడ, విజయవాడ వైపుకు పంపించడం జరుగుతుంది. జాతరకు వచ్చు భక్తుల వాహనాల పార్కింగ్ నిమిత్తం పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగినది.

మొదటి పార్కింగ్ ప్రదేశం : సూర్యాపేట మీదుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను జాతీయ రహదారి 65 మీద గల హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి రాంకోటి తండాకు వెల్లు మార్గంలో వాహనాల పార్కింగ్ కు ద్విచక్ర వాహనాలను, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు.

రెండవ పార్కింగ్ ప్రదేశం : గరిడేపల్లి, పెనపహాడ్ వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను కలక్టర్ పాత కార్యాలయం వెనుక గల స్థలంలో భారి పార్కింగ్ స్థలం ఏర్పాటు.

మూడవ పార్కింగ్ ప్రదేశం : కోదాడ, మునగాల, గుంపుల వైపుగా జాతర కు వచ్చే భక్తుల వాహనాలను ఖాసింపేట గ్రామం వెల్లు మార్గంలో పార్కింగ్ స్థలం ఏర్పాటునాలుగోవ పార్కింగ్ ప్రదేశం: మోతే, చివ్వేంల మీదుగా జాతరకు వచ్చే భక్తుల వాహనాలను చివ్వేంల మీదుగా మళ్లించి మున్యానాయక్ తండా వద్ద(గట్టుకు వెనకాల) పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు.

# సెలవు దినాలలో మట్టి తరలింపుకు అనుమతి లేదు

**పెద్దపల్లి, ధర్మారం,ఫిబ్రవరి ,10 :మన సాక్షి,**



సామాన్య ప్రజలకు సొంత అవసరాల కోసం అవసరమైన మట్టి ,మోరం తీసుకునేందుకు తహసీల్దారుల ద్వారా అతి తక్కువ ధరకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సొంత ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టి, మోరం సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జిల్లాల్లో మట్టి, మోరం తీసుకునేందుకు ఒక ట్రాక్టర్ 200 రూపాయలు, టిప్పర్ 800 రూపాయల రుసుము తహసిల్దార్ లకు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. మట్టి, మోరం అవసరమైన వారు మండల తహసిల్దార్ కార్యాలయంలో మట్టి అవసరం, ట్రిప్పుల వివరాలు, వాహన వివరాలు, డ్రైవర్ లైసెన్స్ కాపీ ను జత చేస్తూ దరఖాస్తు చేసుకుని ట్రాక్టర్ 200 రూపాయల, టిప్పర్ 800 రూపాయలు చొప్పున రుసుము చెల్లించిన 24 గంటల్లో అనుమతులు జారీ అవుతాయని అన్నారు. మట్టి తరలింపు స్థలం, తేదీ, సమయం, అనుమతించిన వాహనాలు వివరాలతో తహసిల్దార్ అనుమతులు జారీ చేస్తారని, తహసిల్దార్ జారీ చేసిన అనుమతి పత్రంతో సంబంధిత మండలంలో గుర్తించిన లోకల్ రిసోర్స్ వద్ద నుంచి మట్టి, మోరం ను తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. మట్టి సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఎక్కడా డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాలని, సాయంత్రం 5 తరువాత మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మట్టి తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్, టిప్పర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహానానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. మండలాల్లో గుర్తించిన మట్టి లోకల్ రీసోర్స్ లలో సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి, ప్రతి రోజు తరలించే మట్టి వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ప్రతి నెలా మట్టి తరలింపు వివరాలతో నివేదికను సంబంధిత తహసిల్దార్లు అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెండింగ్ వేతనాలను చెల్లించాలి ఎఐటియుసి




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మన సాక్షి:**

తెలంగాణ వైద్య విధాన పరిషత్.ఆసుపత్రులలో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, స్వీపర్, సూపర్వైజర్ల మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికుల తో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు ......ప్రతినెల 1వ తేదీ నాడు ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నారని ముఖ్యమంత్రి మొదలు మంత్రులందరూ అనునిత్యం చెబుతున్నారని కానీ క్రింది స్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం నెలలు తరబడి పెండింగ్లో ఉంచుతున్నారని అన్నారు . వాస్తవానికి వీరి జీతం చాలా తక్కువ అయినప్పటికిని ప్రభుత్వం వీరిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మిగిలిన ఉద్యోగులు మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా గ్రీన్ ఛానల్ ను ఏర్పాటు చేసి ఒకటవ తేదీనే జీతాలు ఇచ్చేలా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. టీవీవిపీ ఉద్యోగులకు సంబంధించి గత ఏడు నెలలుగా బిల్లులు కాంట్రాక్టర్లకు రావడంలేదని వారు తమతో చెప్పినట్లు తెలిపారు . ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎఐటియుసి అధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవి, వెంకన్న, కాంట్రాక్ట్ ఉద్యోగులు సైదా, కమలమ్మ, సుజాత ,అనిత, వీరకూమరి.తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 10 మనసాక్షి :-**



జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 04 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ,ఎస్ఐలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని,ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# కన్నెర్ర చేసిన ఖమ్మం కలెక్టర్..?

**ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేసిన కలెక్టర్**



**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 10 మన సాక్షి:**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మజ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అయిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు సమాచారం అందించి వారి అనుమతి లేకుండా జిల్లా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులకు శాఖాపరమైన సమావేశాలు హైదరాబాద్ లో ఏవైనా ఉంటే ముందుగా జిల్లా యంత్రాంగం అనుమతి తీసుకోవాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఉదయం సమయానికి వచ్చి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేని సమయంలో, సీనియర్ అధికారి ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని, ప్రజలతో మర్యాదగా, జవాబుదారీతనంతో ప్రవర్తించాలని అన్నారు. ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన జి. జాన్సీ తన కుమార్తె భవానికు శాశ్వత దృష్టి లోపం ఉందని, తన కూతురుకు 100 శాతం దృష్టి లోపం ఉన్నందున 100 శాతం వైకల్యంతో సదరం సర్టిఫికెట్ జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు రాస్తూ పరీక్షించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బి. వినయ్ కుమార్ తనకు వికలాంగుల కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి అర్హత, అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్ట కోటకు చెందిన డి. నర్సమ్మ తాను గత 50 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్నానని, తనకు పట్టా పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు: బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్

**శంకర్పల్లి: ఫిబ్రవరి 10: (మన సాక్షి):**



విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించి పాఠశాలకి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం శివ ప్రకాష్ మిత్రుడు కీర్తిశేషులు శ్యామల శ్యామ్ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఆదర్శ అనాథ శరణాలయంలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి, పండ్లు, బిస్కెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం కొత్తపేట్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సుమారు వందమంది పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కోసం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పై కూడా ఆసక్తి చూపాలని తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులను ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శివ ప్రకాష్ కోరారు. కార్యక్రమంలో అజయ్ కుమార్, రాకేష్, రవి యాదవ్, సాయి యాదవ్, కళ్యాణ్, సూర్య, సుబ్బు, గణేష్, తరుణ్, ఆసిఫ్, గని తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై విచారణ జరపాలి

**ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**




**వెంకటాపురంఫిబ్రవరి 10 మన సాక్షి**

వెంకటాపురం ఐసిడిఎస్ కార్యాలయం నందు ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై విచారణ జరిపించాలని ములుగు జిల్లా పర్యవేక్షణ అధికారి కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ పర్శిక సతీష్ మాట్లాడుతూ వెంకటాపురం అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి సిబ్బంది సమయపాలన పాటించాలని, మరియు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని,0–6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల ఉన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు మరియు పాలిచ్చే తల్లులకు ఐసిడిఎస్ పథకం కింద నాణ్యమైన పోషకాహారం మెనూ ప్రకారం అందించాలని కోరారు.ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొన్ని అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు సిబ్బంది, సకాలంలో సమయపాలన పాటించడం లేదని సూపర్వైజర్స్,డి డబ్ల్యు ఓ,2023సం,నుండి 2024 సం,వరకు ఐసిడిఎస్ వెంకటాపురం ప్రాజెక్ట్ పరిధిలో అక్రమ బిల్లులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, నాగరాజు, సురిటీ నవదీప్, బొగ్గుల రాజ్ కుమార్, సోర్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం దివ్య ఔషధం..!!

**శ్రీ జ్ఞానానంద స్వామి**

**మదనపల్లి, ఫిబ్రవరి 10, మన సాక్షి :**




ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ జ్ఞానానంద స్వామి పేర్కొన్నారు. కడప క్రాస్ దగ్గర సద్దికూటి హరినాథ్, సద్దికూటి దామోదర్ కుటుంబీకుల ఆద్వర్యంలో నూతనంగా నిర్మించబడిన అచల సద్గురు సేవా నిలయం (అచలార క్షేత్రం–2)ను సోమవారం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంత సేపు సామూహిక ధ్యానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరీరం, మనసు, ఆత్మల సమతుల్యత మీదనే సంపూర్ణ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. ప్రకృతికి అనుగుణంగా నడవాలన్నారు. ధ్యానంతో ఒత్తిడి ఆందోళన తగ్గుతుందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు వివిధ రోగాలు నియంత్రణలోకి వస్తాయన్నారు. ఏకాగ్రతను, జ్ఞాపక శక్తిని పెంచుతుందన్నారు. ప్రశాంతతను ఇచ్చే ఆయుధంగా ధ్యానం పని చేస్తుందన్నారు. సాధన వల్ల ధ్యానం చేయడం సులభమన్నారు. జీవితంలో ముందుకు సాగడానికి ఉపకరిస్తుందన్నారు. మాననీయ విలువలు ఇనుడిస్తాయన్నారు. చివ్య ఔషధంలా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వకుళాదేవి, సద్దికూటి సుబ్బన్న, ఎస్. శ్రీనివాసులు, సుగుణమ్మ, ఎస్. లక్ష్మిదేవి, దేవిశ్రీ, మహర్షి తదితరులతో పాటు వివిధ గ్రామాల వారు పాల్గొన్నారు

# పరీక్షలంటే ఆందోళన ఎందుకు?

**ప్రశాంతంగా చదివి.. పరీక్షలకు సిద్ధం కావాలి**

**శంకర్పల్లి: ఫిబ్రవరి 10: (మన సాక్షి):**



పరీక్షలంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శంకర్పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సోమవారం పట్టణ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో చదివే సుమారు వందమంది పదవ తరగతి విద్యార్థినులకు వార్షిక పరీక్షల సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మానసికంగా ఆందోళనకు తావివ్వకుండా ప్రశాంతంగా చదువుకుని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఇప్పుడున్న 40 రోజుల సమయంలో సబ్జెక్టుల వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని, గత సంవత్సర ప్రశ్నాపత్రాలు విశ్లేషించుకోవాలి, పాఠ్యాంశాలు మరొకసారి పునశ్చరణ చేసుకోవాలని విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ,ఫిబ్రవరి 10, మన సాక్షి:**

జిల్లాలో వివిధ రకాలుగా మోసపోయిన బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 45 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు వస్తున్నాయన్నారు. అదేవిధంగా డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపాయిన 9 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అధిక వడ్డీ ఆశ, సులువుగా లోన్లు ఇప్పిస్తామంటూ, చైన్ సిస్టం ద్వారా అధికంగా డబ్బు సంపాదించ వచ్చు అంటూ సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎవరైనా బాధితులు సైబర్ మోసాలకు గురి అయితే 1930 సమాచారం అందించాలని కోరారు.ప్రతి సోమవారం 11 గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని,మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయగలరని తెలిపారు.

# మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు



**మూడనమ్మకాలు సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు**

**చిన్న గూడూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ**

**చిన్న గూడూర్ ఫిబ్రవరి 10 మనసాక్షి**

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం పరిధిలోని విస్సంపెల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మూడనమ్మకాలు సైబర్ నేరాలపై కళాబృందం గుడుంబా గంజాయి గుట్కా వాటి వల్ల కలిగే నష్టాలు చేతబడి రాబోయే ఎలక్షన్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించామని ఎస్సై ఝాన్సీ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై ఝాన్సీ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు మూఢనమ్మకాలు నమ్మకూడదు అని అన్నారు అలాగే మూఢనమ్మకాలను చట్టం నమ్మదని ఆ విషయాన్ని గ్రామ ప్రజలకు అర్థమయ్యేలా తెలిపేందుకు

కళాబృందం చేతబడి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు కావున ఆయా గ్రామాల ప్రజలు ఎవరో చెప్పిన మాటలు వినకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు గ్రామాల్లో ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్ చిన్న గూడూర్ ఎస్సై ఝాన్సీ మరియు పోలీస్ శాఖ సిబ్బంది సతీష్ కుమార్ తిరుపతి రమేష్ కళాబృందం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం.

**జగిత్యాల, ఫిబ్రవరి 10,(మన సాక్షి) :**



**బీసీల సంఖ్యను తక్కువగా చూపడం శోచనీయం.**

**కేసిఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే ..**

**రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉంది.**

**రాజకీయ కక్షలు పక్కన పెట్టి అభివృద్ధి, సంక్షేమం పై దృష్టి పెట్టాలి.**

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల సంఖ్యను తక్కువగా చూపడం శోచనీయమని, కేసిఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే... రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు ఉద్యమం ఆగదని, రాజకీయ కక్షతో రైతులకు రేవంత్ సర్కార్ నీళ్లు ఇవ్వడం లేదని, రాజకీయ కక్షలు పక్కన పెట్టి అభివృద్ధి, సంక్షేమం పై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే... రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉందని, ఐఫోన్ కు, చైనా ఫోన్ కు ఎంత తేడా ఉంటదో... కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి అంత తేడా ఉందన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని సీఎం రేవంత్ రెడ్డి బూరడి కొట్టించారన్నారు. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదని, తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని, స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదని ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనని, బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదని, మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలన్నారు. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని, 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని, లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందని, బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంటును తప్పుదోవపట్టించారని, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని, ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారని, ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి ఉందన్నారు. కేసీఆర్ పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని, రైతులను నీళ్లించే తెలివి లేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలన్నారు. ఆడపిల్లలు స్కూటీలు, మహిళలకు రూ.2500 ఏమయ్యాయని, మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారు.. తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదని, రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారని, అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని, ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు ఓరుగంటి రమణరావు, అమీన్ ఉల్ హాసన్, గట్టు సతీష్, ఆనంద్ రావు, ఆసిఫ్, దేవేందర్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్, ప్రజాసంఘాల మహా ధర్నా బయలుదేరిన సిపిఎం నాయకులు



**వేములపల్లి జనవరి 10 మనసాక్షి**

కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లో మహాధర్నకు సిపిఎం మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, బడుగు, బలహీనవర్గాలకు ఉపయోగకరంగా

లేదని, కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందని విమర్శలు చేసి హైదరాబాదులోని ఇందిరా పార్క్ మహాధర్నకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు పాల్వాయి రామ్ రెడ్డి, సిపిఎం గ్రామ కార్యదర్శి పుట్టల సైదులు, సిపిఎం మండల నాయకులు ప్రణీత్ రెడ్డి, మండల సిపిఎం మహిళా నాయకులు, పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల అమల్లో అధికారులకు సూచనలు

## ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాల్లో గ్రౌండింగ్ సమావేశాలు



**హైదరాబాద్:**తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారుల కు కీలక సూచనలు చేస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు దిశగా కసరత్తు కొనసాగు తోంది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో తాజాగా అధికారులకు కీలక సూచనలు అందాయి. ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇక, ఈ గ్రామాల్లో ఇళ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాటు ప్రారంభించారు. ముందుగా ఆ గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రీ గ్రౌండింగ్ తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు కోసం ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రీ గ్రౌండింగ్ సమావేశాల నిర్వహణ దిశగా కసరత్తు చేస్తోంది. ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం లో అనుసరిం చనాల్సిన విధానాలు.. నిర్మాణ సామాగ్రి.. ఎలా నిర్మాణం చేపట్టాలనే వాటితో పాటుగా వారి సందే హాలకు పరిష్కారం చూపేలా ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ధి దారులకు పథకం అమలుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసింది. అందులో భాగంగా ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత స్థలం చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుడు మరోచోట ఇల్లు కట్టుకుంటాననంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ లబ్ధిదారుల కోసం తమ స్థలంలో లబ్ధిదారుడు ముగ్గు పోసుకొని సిద్ధమైన తరువాత సమాచారం ఇస్తే గ్రామ కార్యదర్శి అక్కడకు వచ్చి వారిని ఫోటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేస్తారు. నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేసి ఇస్తారు. అదే విధంగా ప్రతీ లబ్ధిదారుడు కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. పునా ది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. ప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని

నిర్ణయించగా, దీనికి సంబంధించి కూపన్లను తహసీల్దార్ లేదా

ఆర్డీవో ద్వారా అందించాలని స్పష్టం చేసారు. నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం మొదటి విడతలో 71,482 ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించింది. కాగా, ఇందులో 21 నియోజకవర్గాల్లో 1000కి పైగా ఇళ్లను ఇవ్వనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2,528 ఇళ్లు , మంథని 1,952, బోథ్ 1,538, పరకాల 1,501 ఇళ్ల పంపిణీకి నిర్ణయించారు. ఆ తరువాత వరుసగా హుస్నాబాద్, సిర్పూర్, దుబ్బాక, పరిగి, బెల్లంపల్లి, జహీరాబాద్ వంటి నియోజకవర్గాల ల్లో ఇళ్లను ఇవ్వాలని నిర్ణయించారు. మిగిలిన నియోజకవర్గాల్లో వెయ్యి వరకు ఇళ్లను ఇచ్చేందుకు ఎంపిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై కసరత్తు కొనసాగుతున్న వేళ పథకాల అమలు విషయంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి.

# స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగస్వాములు కావాలి

అమరావతి: స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు. ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, అందుకు బ్యాంకులు సహకరించాలన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యంఎస్ఎల్ బిసి సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని ప్రోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.ప్రకృతి సేద్యం గేం ఛేంజర్బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదురాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే



ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం

చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.దర్యాప్తు సంస్థలకు సహకరించండిగత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. '2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది' అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ???వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృద్ధి సాధించాలని సీయం నిర్దేశిరచారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా.' అని అన్నారు. ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... రాష్టాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించాలి. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలకు ÷నాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. హెల్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి' అని బ్యాంకర్లను కోరారు. రాష్ట్ర ఎంఎఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం ఒక ఆంటప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాన. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసంరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి' అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ,

స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ పణ్రాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడదుల చేసినట్లు తెలిపారు. జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఏఓ బషీర్ మట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.